క్లుప్తంగా

కబ్జాలను అరికట్టాలి



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలోని 102 సర్వే నంబర్‌లో గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేద రైతుల భూములను కొందరు కబ్జా చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కబ్జాలను అరికట్టాలని కోరారు. ఈ మేరకు గురువారం వారు తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రాని అందజేశారు. అంతకు ముందు రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్షణమే తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

విద్యార్థులు నిత్యం కళాశాలకు రావాలి



ధర్పల్లి: విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా నిత్యం హాజరు కావాలని ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అన్నారు. మండల కేంద్రంలోని కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి మార్కులు సాధించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు కళాశాలకు ప్రతిరోజు హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. సీనియర్ లెక్చరర్ సురేష్ బాబు, హరిత, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల శ్రీ దత్త నిర్మలాశ్రమాలయంలో గురువారం 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర పతినిధి రొట్టె యుగంధర్, జిల్లా అధ్యక్షుడు జనగామ చంద్రశేఖర శర్మ, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు, ఆలయ వ్యవస్థాపకుడు సాంబయ్య శాస్త్రి భక్తులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిక

నిజామాబాద్ సిటీ: దేశాయి బీడీప్యాకర్స్, నందిపేటకు చెందిన బీడీకార్మికులు బీఎల్‌టీయూ నుంచి సీఐటీయూలోకి చేరారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గురువారం వారిని కార్యదర్శి నూర్జహాన్ సంఘంలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. సీఐటీయూ బీడీ కార్మికుల తరపున పోరాడి వారి హక్కుల కోసం కృషి చేస్తుందన్నారు. కార్మికులు భూమయ్య, రఫీక్, సయ్యద్ పాషా, సాగర్, దత్తాత్రి, సిహెచ్ గోవర్ధన్, డి.ప్రసాద్, గంగాసాయిలు, డి నవీన్, రుక్మన్న, సాయిలు, భూమయ్య, నరసయ్యలు పార్టీలో చేరారు.

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు సరికావు

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ కులాలను విస్మరిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించడం సరికాదని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజానరేందర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీసీలను పట్టించుకోలేదన్నారు. దీంతో బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిపోయారని అన్నారు. చేపలు, గొర్రెల పంపిణీలో అవినీతి చేశారని మండిపడ్డారు. బీసీబంధు ప్రకటించినా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం పెరుగుతుందన్నారు.

వేతనాలు చెల్లించాలి



నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖలో ఇటీవల నూతనంగా టీచర్ ఉద్యోగం పొందిన వారికి తక్షణమే వేతనాలు చెల్లించాలని తెలంగాణ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కృపాల్‌సింగ్ కోరారు. ఈమేరకు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు వినతిపత్రం అందించారు. ఇదివరకే కొత్త టీచర్ల వేతనాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. కావున వెంటనే వేతనాలు మంజూరు చేయాలన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మల్లారంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఉపాధ్యాయులు



డిచ్‌పల్లిలో..

- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్
- ముగిసిన సీఎం కప్ క్రీడాపోటీలు



మోపాల్‌లో..



నగరంలో..

నిజామాబాద్ రూరల్/మోపాల్(నిజామాబాద్‌రూరల్): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. రూరల్ మండలం మల్లారం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని అన్నారు. విద్యార్థులు చదువుకు ఎంత ప్రాముఖ్యతను ఇస్తారో క్రీడలకు సైతం అంతే ప్రముఖ్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే డిచ్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి డీఈవో అశోక్, 7వ బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ హాజరై, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీడీవోలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ గౌడ్, ఎంఈవోలు సేవ్లా, శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మోపాల్: మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం సీఎం కప్ పోటీలు ముగిశాయి. విజేతలకు ఎంపీడీవో రాములు నాయక్, ఎంఈవో గేమ్ సింగ్ బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో..

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్ పరిధిలో ఈనెల 10నుంచి నిర్వహించిన మున్సిపల్‌స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. గత మూడు రోజులుగా పాత కలెక్టరేట్ మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, తదితర పోటీలు జరిగాయి. ఇందులో గెలిచిన వారికి అధికారులు బహుమతులు అందజేశారు. జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న, అడిషనల్ కమిషనర్ శంకర్, ఎంఈవో సాయరెడ్డి, గౌడ్, పీఈటీలు పాల్గొన్నారు.

రైతులకు రుణాల మంజూరు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ సొసైటీ పరిధిలోని రైతులకు రుణమాఫీ అనంతరం కొత్త రుణాలు మంజూరు అయినట్లు చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. రుణాలకు సంబంధించిన పాసు పుస్తకాలను చైర్మన్ రైతులకు అందజేశారు. వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు బార్ల సంతోష్, కళ్లం సాయ రెడ్డి, గోవర్ధన్, కళ్లం భోజా రెడ్డి, మల్లుబాయి, ప్రమోద్ కుమార్, ఆరే రాజేశ్వర్, గొల్ల గంగాధర్, వెల్మ నర్సా రెడ్డి, కట్ట నర్సయ్య, పచ్చుక లసుంబాయి, కార్యదర్శి తొర్తి మల్లేష్, సిబ్బంది గంగన్న, ముత్యం, దేవరాజు, గంగాధర్, రాజు, గంగారం, రైతులు పాల్గొన్నారు.



రూ.4వేల జీవన భృతి ఇవ్వాలి



వర్ని: బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఎలాంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా రూ.4వేల జీవన భృతి చెల్లించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం బీడీ కార్మికులతో కలిసి మోస్రా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ప్రభుత్వం వెంటనే హామీలను నెరవేర్చాలన్నారు. బీడీ కార్మికులు పద్మ, సుజాత, లక్ష్మీ, కళావతి, శంకరమ్మ, సావిత్రి, గంగమణి, సునంద తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



నిజామాబాద్‌అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ అన్నారు. నగరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 6వ రోజుకు చేరింది. రిలే దీక్షల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ వైభవంగా అయ్యప్ప పడిపూజ



బోధన్: పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజ వైభవంగా కొనసాగింది. ప్రిన్సిపల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి అధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన దీక్షా స్వాములు అయ్యప్ప నామ స్మరణతో భజనలు, కీర్తనలు ఆలపించారు.18 పడిస్వాములు నారాయణ, సాయిలు, రాజేష్‌ను సన్మానించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



ధర్పల్లి: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ మాలతి అధికారులను ఆదేశించారు. మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆమె పరిశీలించారు. సర్వేలో తప్పిదాలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. సర్వేపై పలు సూచనలు, సలహాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీకేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు.

సంక్షిప్తం

'రోడ్డు కాదు ప్లాట్'

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని ఆర్కే అపార్ట్‌మెంట్ రోడ్డు వివాదానికి సంబంధించిన స్థలం రిజిస్ట్రేషన్ ప్లాట్ అని స్థల యజమాని జన్నపల్లికి చెందిన కొండూరు నగేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సొంత ప్లాట్‌ను అపార్ట్‌మెంట్ వాళ్లు రహదారిగా చిత్రీకరిస్తూ అనవసరంగా రాజకీయ రంగు పులుముతున్నారని అన్నారు. తనవద్ద స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు ఉన్నాయని తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

సిరికొండ: సినీ నటుడు మోహన్‌బాబు జర్నలిస్టులపై చేసిన దాడిని సిరికొండ ప్రెస్‌క్లబ్ సభ్యులు ఖండించారు. ఈమేరకు వారు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినీ నటుడు మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాష్ రాజన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత



మోపాల్: మండలంలోని తాడెం గ్రామానికి చెందిన కూచన్‌పల్లి రఘుపతి, విజయ వారి కుమార్తె ప్రజ్ఞా రెడ్డి జ్ఞాపకార్థం గురువారం వీడీసీకి బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. గ్రామపెద్దలు అనంత్‌రెడ్డి, సూర్యా రెడ్డి, నాగార్జున, జలంధర్‌రెడ్డి, బుజేందర్, పాపయ్య, రఘుపతిరెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: గో రక్షణ, భూ రక్షణ, దేశ రక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మహా పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వామి గురువారం నగరానికి విచ్చేశారు. ఈసందర్భంగా ఆయనకు మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. భగవద్గీతలను పంపిణీ చేయడం అభినందనీయమని బాల కృష్ణ గురుస్వామి పేర్కొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక



మోపాల్(తెయూ): తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి అంతర్జాతీయ యువజన సదస్సుకు ఎంపికై నట్లు ప్రాజెక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ సంగ్రామ్ కేసరి సమాద్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14నుంచి 18వరకు ఒడిస్సా రాష్ట్రంలోని సంబల్పూర్‌లో సదస్సు జరుగుతుందన్నారు. 'టూరిజం అభివృద్ధి అవకాశాలు–యువకుల పాత్ర'అంశం ఆధారంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సదస్సులో 22 దేశాలు, 28 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. టూరిజం అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై జరిగే చర్చాగోష్టిలో రవీందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రం నుంచి తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి ఎంపిక కావడంపై తెయూ వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, అధ్యాపకులు అభినందించారు.

వచనాలయం రక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేస్తాం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ పరిరక్షణ కోసం ప్రత్యేక ప్రజాసంఘాలతో సమావేశం నిర్వహించి, కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కోనేరు సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడాల్సిన వచనాలయం కాంట్రాక్టర్ల చేతిల్లోకి వెళ్లడం ఆందోళనకరమన్నారు. కాంట్రాక్టర్ల చేతుల నుంచి బాపూజీ వచనాలయ స్థలం రక్షించడానికి బాపూజీ వచనాలయ పరిరక్షణ కమిటీ సమితిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, మేధావులు, సీనియర్ సిటిజన్లతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈనెల 15న ఆదివారం ప్రెస్ క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ హాజరుకావాలని కోరారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని జీజీ నడ్కుడలో గురువారం మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. పైప్‌లైన్‌కు గత కొన్ని రోజులుగా రెండు చోట్ల లీకేజీ ఏర్పడి నీరు వృథాగాపోతుంది. జీపీకార్యదర్శి సుప్రియ స్పందించి, పంచాయతీ నిధులతో మరమ్మతులు చేయించారు.

గ్రంథాలయాల్లో సౌకర్యాలు కల్పిస్తాం



బోధన్‌టౌన్(బోధన్): జిల్లాలోని గ్రంథాలయా ల్లో సౌకర్యాలతోపాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు పోటీ పరీక్షల పుస్తకాలను సమకూర్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయాలసంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని గ్రంథాలయంలో కావాల్సిన ఫర్నిచర్‌తోపాటు పలు పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రంథాలయంలో ఫర్నిచర్, పుస్తకాలను 50 రోజుల్లోనే ఏర్పాటు చేసిన చైర్మన్‌ను, కౌన్సిలర్ శరత్‌రెడ్డిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తలారి నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిరావాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): ఈ నెల 14న హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో జరిగే దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్సవానికి జిల్లాలోని కురమలు తరలిరావాలని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్న ఒక ప్రకటనలో కోరారు. సీఎం రేంవత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభిస్తారన్నారు.

ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు పెంచాలి



రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న టూటా ప్రతినిధులు

మోపాల్(తెయూ): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 65 ఏళ్లకు పెంచాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షుడు పున్నయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం టూటా ఆధ్వర్యంలో తెయూ వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పున్నయ్య మాట్లాడుతూ.. ఉన్నత విద్యాశాఖ పరిధిలో 12 యూనివర్సిటీలు ఉన్నాయని, వాటిల్లో 2817 ప్రొఫెసర్ పోస్టులకుగాను కేవలం 757 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని తెలిపారు. అంతేగాకుండా ప్రతినెలా అన్ని యూనివర్సిటీల్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున పదవీ విరమణ చేస్తున్నారన్నారు. ఫలితంగా భవిష్యత్‌లో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు న్యాక్ గ్రేడ్ అర్హత కోల్పోనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచాలని డిమాండ్‌చేశారు. టూటా ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, నాగరాజ్, వాసం చంద్రశేఖర్, ప్రొఫెసర్లు అరుణ, అపర్ణ, సీహెచ్ ఆరతి, బాలకిషన్, కిరణ్మయి, ప్రవీణ్, ప్రసన్న శీలా, నీలిమ, మహేందర్ పాల్గొన్నారు.

సకాలంలో లోన్లు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ శంకర్

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే రుణాలను బ్యాంక్ అధికారులు సకాలంలో మంజూరు చేయాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ సూచించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం టౌన్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. సంఘాలకు ఇచ్చిన రుణాలు, వడ్డీలేని రుణాలు, వీధివిక్రయదారులకు అందించే రుణాలు, గ్రూపు రుణాలు, వ్యక్తిగత రుణాలు, మహిళా శక్తి యూనిట్ రుణాలన్నింటిని క్లియర్ చేయాలని సూచించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు పూర్తిచేయాలన్నారు. రుణాల రికవరీలు సైతం వెంటవెంటనే వసూలు చేయాలన్నారు. ఎల్‌డీఎం అశోక్ చౌహాన్, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, టీఎంసీ శోభ, సీవోలు అర్చన, సరిత, సవిత, శారద, హారిక, సంతోష్ ఎస్‌బీఐ, యూబీఐ, బ్యాంక్‌ఆఫ్ బరోడా, హెడ్ఎఫ్‌సీ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి



పెర్కిట్(ఆర్మూర్): రోడ్డు ప్రమాదాలను నివారించడానికి విద్యార్థులందరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ఆర్మూర్ ఎంవీఐ వివేకనందరెడ్డి సూచించారు. పెర్కిట్ లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు గురువారం రోడ్డు భద్రత గురించి తెలుసుకోవడానికి ఆర్మూర్ ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఎంవీఐ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ మేజర్ అయిన తర్వాత లైసెన్సు తీసుకొని మాత్రమే వాహనాలను నడపాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మహమ్మద్ మీన్హాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పట్టణంలో వారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గౌతంకుమార్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



రెంజల్(బోధన్): దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని, వీటిపై ప్రజలకు అవ గాహన కల్పించాలని జిల్లా మలేరియా అధి కారి తుకారాం రాథోడ్ అన్నారు. రెంజల్ ఆరో గ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, పలు సూ చనలు, సలహాలను అందించారు. అధికారులు శ్రావణ్‌కుమార్, రవీందర్ ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఆర్మూర్‌టౌన్:విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని ఎస్టీ బాలుర వసతిగృహాన్ని, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. రాజు మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సరుకులను తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ పూర్ణచందర్, వార్డెన్ సురేష్, సానిటరి ఎస్సై గజానంద్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,700	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	72,612		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	35	60	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	35	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	50	90
వంకాయ	10	20	బీట్‌రూట్	50	90
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	25	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్-4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)